www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 4 జులై 2025
5
వైఎస్ఆర్

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ జావిద్ పేర్కొన్నారు. ఎస్‌పి ఈ.జి. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం నగరంలోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావెద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీటు బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మహిళలు ద్విచక్ర వాహనంపై వెళ్ళేటప్పుడు డ్రెస్ చున్నీ, చీర కొంగు ప్రమాదవశాత్తు వీల్ లో చిక్కుకునే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సా..గుతున్న పిఎం విశ్వ'కర్మ' యోజన

- టైలర్లు, మేస్త్రీల దరఖాస్తుల తిరస్కృతి
- కడప జిల్లాకు రూ.66.94 కోట్లు
- అన్నమయ్యకు రూ.4.84 కోట్లు

**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం సా...గుతోంది. ఉభయ జిల్లాల కలెక్టర్ల అధ్యక్షతన కడప, అన్నమయ్య జిల్లాల అధికార యంత్రాంగాలు లాగిన్ సమస్య కారణంగా పథకం పురోగతిని పరిశీలించడం కష్టంగా మారింది. ఎన్ని దరఖాస్తులు అందాయో, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయో, ఎందరికి అర్హత లభించిందో, ఎవరిని శిక్షణ కేంద్రాలకు పింపించాలో, ఎవరికి ఎక్కడ శిక్షణ ఇస్తున్నారో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. రాష్ట్ర కేంద్రం నుంచి అందే అస్పష్ట సమాచారం ఆధారంగా కడప, అన్నమయ్య జిల్లాల అధికార యంత్రాంగాలు చేష్టలుడిగి చూస్తూఉండి పోవాల్సిన దుస్థితి దాపురించిన నేపథ్యంలో కథనం...**

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అనేక సుడిగుండాలను ఎదుర్కొంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల్లో నెలకొన్న గందరగోళం కారణంగా ఇటువంటి పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పరిశ్రమల సమాఖ్య మేనేజర్ కన్వీనర్ ఆధ్వర్యంలో సాగుతోంది. కడప జిల్లా నుంచి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పోర్టల్ 1,63,658 దరఖాస్తులను స్వీకరించింది. వీటిని రాష్ట్ర అధికార యంత్రాంగం స్టేజ్-1, స్టేజ్-2, స్టేజ్-3 దశల్లో స్క్రూటినీ చేసింది. సుదీర్ఘ వడపోత అనంతరం 23,231 దరఖాస్తులను ఎంపిక చేసింది. న్యాక్, సెట్విన్ సంస్థల ఆధ్వర్యంలో ఎంపికైన వారికి శిక్షణను పూర్తి చేసింది. 20,971 దరఖాస్తులను బ్యాంకులకు పంపించింది. అనంతరం బ్యాంకింగ్ సెక్టార్ 8,103 దరఖాస్తులను అర్హులుగా నిర్ధారించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.66.94 కోట్లతో 4,596 మందికి చేతి వృత్తుల పరికరాలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. రూ.32.66 కోట్లతో 1,492 మందికి చేతివృత్తుల పనిముట్లను పంపిణీ చేసింది. అన్నమయ్య జిల్లా నుంచి 40,154 దరఖాస్తులను స్వీకరించింది. 2,617 లబ్ధిదారులకు శిక్షణ పూర్తి చేసింది. 2,151 దరఖాస్తులను బ్యాంకులకు పంపించింది. బ్యాంకర్ల పరిశీలన అనంతరం 567 దరఖాస్తులకు మాత్రమే ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.4.84 కోట్లతో 449 మందికి చేతివృత్తుల పనిముట్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. రూ.3.80 కోట్లతో 322 మందికి పనిముట్లను పంపిణీ చేయడం గమనార్హం.

**రూ.మూడు లక్షలే!**

కడప, అన్నమయ్య జిల్లాలోని 2,059 మంది దరఖాస్తుదారులకు బ్యాంకర్లు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఒక్కో లబ్ధిదారుకు రెండు దశల్లో రూ.మూడు లక్షల వరకు మంజూరు చేస్తోంది. మొదటి దశలో రూ.లక్ష మంజూరు చేసిన మూడు నెలల అనంతరం రెండవ దశలో రూ.రెండు లక్షల చొప్పున పనిముట్ల కల్పన పేరుతో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

**50 శాతం మందికి మొండిచేయి**

జిల్లాలో 1,63,658 దరఖాస్తులు అందిన సంగతి తెలిసిందే. 50 శాతం తిరస్కరణకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. మేస్త్రీ, టైలరింగ్, తదితర పలు కులాలకు సంబంధించి సుమారు 88 వేల దరఖాస్తులు, అన్నమయ్య జిల్లాలోనూ ఇటువంటి తరహా పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి వెన్నెముకగా నిలిచిన మేస్త్రీల దరఖాస్తులను తిరస్కరణకు గురయ్యాయి. దేశాభివృద్ధిలో వ్యవసాయం, పారిశ్రామిక, సేవల రంగాల అనంతరం రియల్‌ఎస్టేట్ రంగం కోట్లాది మందికి ఉపాధి కల్పన ద్వారా దేశాభివృద్ధికి చోదకశక్తిగా నిలుస్తోంది. ఇటువంటి రంగాన్ని నిరాదరించడం ఏమిటనే ప్రశ్న వినిపిస్తోంది. టైలరింగ్ సహా మరో రెండు, మూడు రంగాలకు చెందిన చేతి వృత్తులను నిరాదరించడం ఏమిటనే చర్చ నడుస్తోంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతి వృత్తుల కులాలందరికీ రుణాల మంజూరులో సమాన అర్హత కల్పించాల్సిన అవసరం ఉంది.

# నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి :కలెక్టర్

**ప్రజాశక్తి - కడప**

జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరటే సవవేశ హాలులో స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌పై జెసి అదితి సింగ్‌తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి ప్రజా ప్రతినిధుల సహకారంతో అధికారులు ప్రో యాక్టివ్‌గా పని చేయాలన్నారు. పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, వంటి 10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళిక రూపకల్పనకు నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల అంశాలను సాధించడానికి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటికే జిల్లాలో దాదాపు 78వేల బంగారు కుటుంబాలను గుర్తించామని నియోజకవర్గంలోని మండల వారీగా బంగారు కుటుంబాల మ్యాపింగ్ లక్ష్యాన్ని నిర్దేశించచామన్నారు. ప్రతి గ్రామం , మండలాలలో మార్గదర్శలను గుర్తించే చర్యలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకుని వాళ్ల ఉన్నతికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో రాబోవు ఐదేళ్లల్లో జిల్లాలో హార్టికల్చర్ 17 శాతం, మ్యానుఫ్యాక్చరింగ్ 18 శాతం, ఎనర్జీ 16శాతం, టూరిజం 18 శాతం, రియల్ ఎస్టేట్ 18 శాతం, కమ్యూనికేషన్ 18 శాతం అభివృద్ధి సాధించే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకున్నారని చెప్పారు. కీలక రంగాలైన వ్యవసాయం, పారిశ్రామిక, సర్వీస్ రంగాలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సమస్యలను అధిగమించి ఇచ్చిన లక్ష్యాలను సాధించేందుకు కృత నిశ్చయంతో పనిచేయాలన్నారు. జిల్లా తలసరి ఆదాయం పెంచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఒ హాజరతయ్యా, కడప , బద్వేల్, జమ్మలమడుగు ఆర్‌డిఒలు జాన్ ఇర్విన్, చంద్ర మోహన్, సాయి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## రేషన్ దుకాణం తనిఖీ

**ప్రజాశక్తి-కాశినాయన**

మండల పరిధిలోని చెన్నవరం గ్రామంలో ఉన్న రేషన్ దుకాణాన్ని విజిలెన్స్ అధికారులు గీత ప్రసాద్ రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి శివకుమార్ గురువారం తనిఖీ చేశారు. దుకాణంలో సరుకులు పరిశీలించారు. ఏమైనా ఇబ్బందులున్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తూకంలో మోసం, సరుకులు నాణ్యత గురించి ఆరాతీశారు. అనంతరం ఉన్న బియ్యాన్ని తూకం వేయగా 77 కిలోలు తక్కువ ఉన్నట్లు నిర్ధారించారు. స్టాకు వివరాల బోర్డు లేదని ప్రజలు చెబితే తాము బోర్డు లేనట్లు నివేదికలో రాయమని అధికారులు పేర్కొనడంతో టిడిపి,జనసేన, వైసిపి కార్యకర్తల మధ్య కాసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. బియ్యం తక్కువ ఉండడడం, దుకాణం ఎదుట బోర్డు లేకపోయినా అధికారులు ఎలాంటి కేసు నమోదు చేయకుండా వెళ్లిపోవడంపై ప్రజలు విమర్శించారు.

## సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వినతి

వినతి పత్రం అందజేస్తున్నకార్మికులు

**ప్రజాశక్తి- కడప అర్బన్ :** రాష్ట్ర పిలుపులో భాగంగా కడప మున్సిపల్ ఇంజినీర్ సెక్షన్ కార్మికుల సమస్యల పైన 25 రోజులుగా ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్నామని, సమస్యలు వెంటనే పరిష్క రించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి గోపి కోరారు. గురువారం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంజినీర్ కార్మికుల జీతాల విషయంలో ప్రభుత్వం స్పందిం చకపోవడం బాధాకరమైన పేర్కొన్నారు. ధరలు చూస్తే ఆకాశాన్ని అంటు తున్నాయని, పేద, మధ్యతరగతి కుటుంబాలు కొనే పరిస్థితిలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఇంజినీర్ కార్మికుల జీతాలు పెరగలేదని చెప్పారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని తెలిపారు. శానిటేషన్ వర్కర్లకు ఇచ్చినటువంటి జీవో 36 ఏదైతే ఉందో దాని కూడా రూ.21,24,500 కూడా ఇవ్వమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. న్యాయమైనటువంటి ఇంజినీర్ సెక్షన్ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు ఆపే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బ్రహ్మాన ఒదరెడ్డి, జయ పుత్రుడు, శివ, ప్రదీప్ కుమార్, ఆంజనేయులు,శరత్, శ్రీకాంత్, శ్రీను, లక్షుమయ్య, శ్రీను, కొండయ్య, సురేంద్ర, ఓబులేష్, కార్మికులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**ప్రజాశక్తి-అట్లూరు :** గ్రామీణ పేదల వలసలు నివారించడానికి తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లాలోని వ్యవసాయ కార్మికులందరూ పాల్గొనాలని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం అట్లూరు మండలకార్యదర్శి ఇ .రమణయ్య తెలిపారు గురువారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం అట్లూరు మండలంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి పనికి వెళ్లే వారికి తాగునీరు, పనిముట్లు, వేసవి అలవెన్సు, మజ్జిగ, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, 5 కిలోమీటర్లు దాటితే రాను పోను ఆటో ఛార్జీలు, ప్రతివారం ప్లేస్ స్లిప్పులు బట్వాడా ఇచ్చేవారని చెప్పారు. ఇప్పుడు అన్నీ సౌకర్యాలు తీసేశారని పేర్కొన్నారు. కూలితోపాటు పని రోజులుకూడా తగ్గించారని వాపోయారు. ప్రమాదంలో చనిపోయిన వారికి ఐదు లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అట్లూరు మండలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.రవిచంద్ర, గోపయ్య, శంకరయ్య, ఓబయ్య, స్వప్న సుబ్బమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** స్థానిక మాస్టర్ పాయింట్ వద్ద సిఐటియు విస్తృత సమావేశం బి.నాగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి, సిఐటి యు అనుబంధ సంఘాల అధ్యక్ష. కార్యదర్శులు. రంగాల నాయకులు హాజరై సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం జమ్మలమడుగు సిఐటియు కార్యదర్శి దాసరి. విజయ్ మాట్లాడుతూ మన దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోట్స్ తెచ్చిందని తెలిపారు. కార్మిక వర్గానికి నష్టం కలిగించే ఈ లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీవితాలతో చలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వారు తిరుగుబాటు చేయకముందే, మొండి వైఖరిని మార్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి, కార్యదర్శి భాగ్యమ్మ, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బి.నాగన్న, కార్యదర్శి శేఖర్, విఆర్ఎ యూనియన్ అధ్యక్షులు ప్రతాప్, కార్యదర్శి సుధాకర్, బిసి వెల్ఫేర్ యూనియన్ కార్యదర్శి చెంద్రుడు, ఆటో యూనియన్ నాయకులు దస్తగిరి, మధు అన్ని రంగాల కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## మిద్దెల గ్రామంలోనే పాఠశాల : డిసిసి

**ప్రజాశక్తి-కాశినాయన :** మండల పరిధిలోని మిద్దెల గ్రామ దళితవాడలో ఒకటి నుండి 5వ తరగతి వరకు పాఠశాల అక్కడే ఉండేటట్లు తన వంతు కృషి చేస్తానని డిసిసి అధ్యక్షులు ఎన్.డి. విజయ్యజ్యోతి పేర్కొన్నారు. గురువారం ఆమె మిద్దెల గ్రామంలోని పాఠశాలను ఆమె సందర్శించారు అక్కడి స్థానికులు పాఠశాల సమస్యను ఆమెకు విన్నవించారు. ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడారు. మిద్దెల గ్రామంలోని దళితవాడలో ఉన్న ఎంపిపి పాఠశాల నుంచి మూడు, నాలుగు, ఐదు తరగతులు ఉన్న విద్యార్థులను నరసాపురం మూలపల్లె పాఠశాలలకు తరలించడంలో విద్యార్థులు ఇబ్బంది పడుతారని పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామ దళితుల పక్షాన త్వరలో కలెక్టర్‌కు సమస్యను తెలియజేస్తానని ఆమె పేర్కొన్నారు. ఒకటి నుంచి ఐదు వరకు తరగతులు దళితవాడలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు బాషా, రఫీ, అస్లాం, గ్రామ దళితులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**ప్రజాశక్తి - బద్వేలు :** వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యవంతులుగా జీవనం గడపాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య పేర్కొన్నారు. శనివారం బద్వేల్ మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య అలవాట్లు, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతను గురించి అవగాహన కల్పించడమైనది. అనంతరం హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక మాస్తోత్సవ సందర్భంగా లార్వాపై ఇంటింటి సర్వే చేసి లార్వా ఉన్నచోట అబిట్‌ను చల్లారు. జ్వరాలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతగా ఉంచుకొని, దోమల ద్వారా వచ్చే అంటువ్యాధులైన డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, మెదడువాపు వ్యాధులను నివారించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు, సూపర్వైజర్ నరసింహ ప్రసాద్, సిహెచ్ఒ రాధా, హెచ్‌ఎం ఎల్లారెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎఒకు వినతి పత్రం అందజేస్తున్న జెసి నాయకులు

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపులో భాగంగా వక్ఫ్ పరిరక్షణ జెఎసి గురువారం కలెక్టర్ కార్యాలయ ఎఒకు వక్ఫ్ పరిరక్షణ, జెఎసి ప్రతినిధి బృందం వినతి పత్రం అందించింది. ఈ సందర్భంగా వక్ఫ్ పరిరక్షణ జెఎసి జిల్లా కన్వీనర్ అహ్మద్ బాషా (బాబు భాయి) మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా తయారైన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఆరంభించేందుకు కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రం సమర్పిస్తున్నారని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని అధికారులను కోరారు. వక్ఫ్ పరిరక్షణ జెఎసి సిటీ కన్వీనర్ మోలానా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం, ఇస్లాంకి వ్యతిరేకం అన్నారు. టిడిపి, జనసేనలో ఉన్న ముస్లిం నాయకులు ముస్లిం సమాజానికి ఇంత దగా చేస్తున్న పార్టీలలో ఏ స్వార్థంతో ముందుకెళ్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో వక్ఫ్ పరిరక్షణ జెఎసి నగర నాయకులు, జమియతుల్ ఉలేమా కార్యదర్శి మౌలానా సలావుద్దీన్, మజ్లిసే ఇల్మియా నాయకులు మౌలానా షబ్బీర్, జమియతే అహ్లే హదీసు సభ్యులు అన్వర్, కాంగ్రెస్ పార్టీ నసీరుద్దీన్, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్‌సిపి నాయకుడు ప్రసాద్, ఎస్‌డిపిఐ నగర అధ్యక్షుడు జాబిర్ అలి ఖాన్, కాంగ్రెస్ పార్టీ హమీద్, జెఎసి కో- కన్వీనర్లు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి : జడ్జి

**ప్రజాశక్తి - కడప**

పిల్లల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచించారు. గురువారం కడప నగరం కొండాయపల్లి లో ఉన్న శిశు గృహాన్ని జడ్జి సందర్శించారు. శిశు గృహంలో ఉన్న పిల్లల వివరాలను, వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారికి సంప్రదించవచ్చును అన్నారు. కార్యక్రమంలో శిశు గృహం మేనేజర్, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజలకు లబ్ధి చేకూరేలా పరిపాలన : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి -కడప అర్బన్**

ప్రజలకు లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతూ ఉందని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గురువారం నగరంలోని 48వ డివిజన్ రామచంద్రయ్య కొట్టాలులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం డివిజన్ ఇన్‌ఛార్జి చిట్టా శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను ఎమ్మెల్యే వింటూ ముందుకు సాగారు. సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు పరిష్కార నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సిఎం చంద్రబాబు నాయుడు దేశంలోనే ముందున్నారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్కటి అమలు చేస్తూ ఉన్నారని చెప్పారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వడంతో ఆ కుటుంబాలలో ఆనందాలు వెల్లి విరుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌ఛార్జి సుబ్బరాయుడు, సుధాకర్ యాదవ్, గంగా కుమార్, లక్ష్మయ్య, రవికుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సుపరిపాలన ప్రచారంలో ఎమ్మెల్యే మాధవి

# భారీ విస్ఫోటనానికి ఉగ్రవాదుల కుట్ర

- ఉగ్రవాదుల స్థావరాలపై పోలీసుల ముమ్మర దర్యాప్తు
- నిందితుల ఇళ్లల్లో సూట్‌కేస్ బాంబులు
- డిఎస్‌పి కార్యాలయం సమీపంలో నిర్వీర్యం
- నిందితుల కుటుంబ సభ్యులపై కేసులు నమోదు
- 14 రోజుల రిమాండ్, కడప కారాగారానికి తరలింపు
- వివరాలు వెల్లడించిన కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

**ప్రజాశక్తి-రాయచోటి/రాయచోటి టౌన్**

అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల కార్యకలాపాలపై పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేశారు. తమిళనాడులో జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ మన్సూరు అలీలను 3 రోజుల కిందట ఐబి అధికారులు అరెస్టు చేసి చెన్నైకి తీసుకెళ్లారు. ఐబి అధికారులు అరెస్టు చేసిన తర్వాత రాయ చోటి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గురువారం వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అనేక పేలుడు పదార్థాలు, బకెట్ బాంబులు, సూట్ కేస్ బాంబులు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో వారి ఇళ్లలో దొరికిన సూట్‌కేసు బాంబులను రాయచోటి డిఎస్‌పి కార్యాలయం సమీపంలో ఆక్టోపస్ బృందం పోలీసులు నిర్వీర్యం చేశారు. ఇక్కడ స్థావరాలు ఏర్పరచుకున్న ఉగ్రవాదులపై రాయచోటి పోలీసులు 2 వేర్వేరు కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ అలియాస్ అమానుల్లా ఆయన భార్య షేక్ సైరాబానుపై కేసు నమోదు చేసిన పోలీసులు ఉపా యాక్ట్, పేలుడు పదార్థాల చట్టం, ఆర్మ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. మరో కేసులో ఉగ్రవాది షేక్ మన్సూర్ అలీ ఆయన భార్య షమీంపైన ఇవే సెక్షన్లు వర్తింపజేస్తూ కేసులు నమోదు చేశారు. గురువారం ఆ ఉగ్రవాదుల భార్యలు షేక్ సైరా భాను, షేక్ షమీమ్ అరెస్ట్ చేసి రాయచోటి కోర్టులో హాజరపరచగా విచారించిన న్యాయస్థానం ఇరువురికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో పోలీసులు ఇద్దరిని కడప కేంద్ర కారాగా రానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, అన్నమయ్య జిల్లా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఉగ్రవాద నివాసంలో సోదాలు నిర్వహించడంతో భారీగా పేలుడు పదార్థాలు దొరికినట్లు వెల్లడించారు. 20 సంవత్సరాలుగా పట్టణంలో తప్పుడు పేర్లతో అబూబకర్ సిద్ధిక్ అలియాస్ అమానుల్లా, మహమ్మద్ అలీ అలియాస్ మంసూర్ పేరుతో నివసిస్తున్నారని పక్క సమాచారంతో కొత్తపల్లి, మహబూబ్‌బాషా వీధిలో ఉన్న నిందితుల ఇళ్లను శోధించామని పేర్కొన్నారు. వారి ఇళ్లల్లో భారీ మొత్తంలో విస్ఫోటక పదార్థాలు లభించాయని తెలిపారు. ఇంటిని తనిఖీ చేయడానికి వెళ్లిన పోలీసులపై నిందితుల భార్యలు సైరా భాను, షేక్ షమీం దాడికి ప్రయత్నించడంతో మహిళా పోలీసులు ప్రతిఘటించి ఉగ్రవాద ఇండ్లకు వెళ్లి విస్ఫోటక సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఘటనపై రాయచోటి అర్బన్ పోలీసుస్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశామని తెలిపారు. సైరాభాను, షమీంలను అడ్డుపడి నందుకు, మహిళా పోలీసులపై దాడికి ప్రయత్నించినందుకు అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్‌కి తరలించామని తెలిపారు. వీరికి నిందితుల ఉగ్రచ ర్యలపై ఎంత సంబంధముందో అనే దానిపై దర్యాప్తు కొనసాగుతుందని, నింది తులపై గతంలో కేసులు నమోదై ఉన్నాయని పేర్కొన్నారు. అబూ బకర్ సిద్ధిక్‌పై తమిళనాడులోని నాగూర్, మైలాడు, చెన్నై చింతాద్రిపేట, మదురై తిరుమంగళం పోలీసుస్టేషన్లలో కేసు నమోదైనట్లు తెలిపారు. మహమ్మద్ అలీపై చెన్నై ఎగ్మోర్ పోలీసుస్టేషన్లో కేసు నమోదైందన్నారు. బాంబు అమరిక, పాంప్లెట్‌లతో కలిసి పోలీసు కమిషనర్ కార్యాలయం వద్ద బాంబు ఉంచడం వంటి కేసులు నమోదయాయన్నారు. ఈ ఇద్దరు నిందితులు 20 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో తప్పుడు గుర్తింపులతో నివసిస్తూ స్థానికంగా వివాహాలు చేసుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసుల చొరవతో ఒక పెద్ద ఉగ్ర కుట్రను భగ్నం చేయడంలో ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన పోలీస్ సిబ్బందికి అభినందించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి వెంకటాద్రి, డిఎస్‌పిలు సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల ఇళ్లల్లో స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు

ఉగ్రవాదుల వివరాలు వెల్లడిస్తున్న కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్

# మోసపూరిత వాగ్దానాలను తిప్పికొట్టాలి

**- మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**ప్రజాశక్తి - కడప**

రాష్ట్ర ప్రజలు చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను తిట్టి కొట్టాలని వైసిపి రీజనల్ కో- ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసిపి కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, పరిశీలకులు కొండూరు అజయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కడప నగరంలోని మేడా కన్వెన్షన్ హాల్ వద్ద గల ఉన్న నూతన వైసిపి జిల్లా కార్యాలయంలో జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మేనిఫెస్టో, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, చంద్రబాబు ఒకరిపై మరొకరు పెట్టుకొని బనకచర్ల ప్రాజెక్ట్ వివాదానికి తెరలేపారు అన్నారు. బాబుకు బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేయాలనే ఆలోచన లేదన్నారు. అందుకే వాటిని విదాస్పదం చేస్తున్నారు అని తెలిపారు.బనకచర్ల ప్రాజెక్ట్ జగన్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ఏడాది కాలంలో ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఘోరంగా వైఫల్యం చెంది ఇప్పుడు సుపరి పాలనా సంపద సృష్టిస్తానని చెప్పి అప్పులు చేసినా సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదు విమర్శించారు. తల్లికి వందనంలో సాంకేతిక కారణాల పేరిట దగా చేశారన్నారు. చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు సెక్యూరిటీ లేకుండా ఇంటింటికి వెళ్ళితే ప్రజలు చొక్కా పట్టుకుంటారన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు దాసరి సుధ, ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, కమలాపురం ఇన్‌ఛార్జి నరేన్ రామాంజుల రెడ్డి, జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వెంకటరమణకు ఎల్ఒసిని అందిస్తున్న బిటెక్ రవి

## ప్రతి సమస్యకూ పరిష్కారం

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బిటెక్ రవి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు వారి వారి సమస్యలపై బీటెక్ రవికి అర్జీల రూపంలో విన్నవించారు. ఇందుకు స్పందించిన బీటెక్ రవి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నారని అన్నారు. అంతకుమునకు సింహాద్రిపురం మండలం గురిజాల గ్రామానికి చెందిన వెంకటరమణకు వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన ఎల్ఒసి అందించారు.

## 6న వేంపల్లెలో మెగా జాబ్‌మేళా

**ప్రజాశక్తి - వేంపల్లె**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 6న ఆదివారం వేంపల్లెలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొప్పర్తిలో ఉన్న ఎఐఎల్ డిక్సన్ టెక్నాలజీ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో చర్చించారన్నారు. ఆ మేరకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వేంపల్లెలో మెగా జాబ్‌మేళాను శ్రీవీరాంజనేయ సర్వీస్ ఆధ్వర్యంలో ఎఐఎల్ డిక్సన్ టెక్నాలజీ కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బిఇ, బిటెక్ పాస్ అయిన వారు అర్హులన్నారు. 19 నుండి 32 ఏళ్లలోపు ఉండాలన్నారు. జీతం నెలకు రూ.12,400 నుండి రూ.18 వేల వరకు ఉంటుందని చెప్పారు. ఫిఎఫ్, ఈఎస్ఐ, ఒటి, అటెండెన్స్ బోనస్ కింద రూ.1000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం, డ్యూటీ సమయంలో ఉచిత భోజన సదుపాయం ఉంటుందన్నారు. వైద్య సౌకర్యం కల్పిస్తారన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఇనాయతుల్లా, వేమ కుమార్, వీరబద్ర, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## దొరసానిపల్లెలో 'సుపరిపాలనకు తొలి అడుగు'

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని దొరసానిపల్లె టిడిపి ఇన్‌ఛార్జి మాడం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆదేశానుసారం గురువారం ఆయన దొరసానిపల్లెలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన, అమలు చేయబోయే వాటిని కరపత్రాల రూపంలో వివరించారు. కార్యక్రమంలో దొరసానిపల్లె టిడిపి నాయకులు సారెడ్డి రఘునాథరెడ్డి, రబ్బా శ్రీరాములు, గంగాధర్, అగస్తా వెంకటేశ్, పెద్ద జమ్మయ్య, పుల్లయ్య, బ్రహ్మయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ఆటో, ద్విచక్రవాహనం ఢీ

**- గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు**

**ప్రజాశక్తి - లింగాల**

మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో గురువారం ఆటో, ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి గాయపడ్డాడు. ద్విచక్ర వాహనంపై వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వృక్షశాస్త్ర అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి - తొండూరు**

తొండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగంలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుడు పోస్టును తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. ఆ మేరకు కళాశాల ప్రిన్సిపల్ బి. మురళీధర్ రావు గురువారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కనీసం 50శాతం మార్కులతో ఎంఎస్‌సి వృక్షశాస్త్రంలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. తమ బయోడేటాను శనివారంలోపు కళాశాల కార్యాలయంలో స్వయంగా అందజేయాలన్నారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి డెమో క్లాస్, ఇంటర్వ్యూ ఈనెల 7న కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా మొహరం వేడుకలు

**దువ్వూరు :** మొహరం వేడుకల్లో భాగంగా ఏడవ రోజు గురువారం ముస్లింలు బంగారు పీరుతో అగ్నిగుండంలోకి ప్రవేశించారు. అంతకుముందు బాణాసంచా, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

# నేషనల్ హైవే పనులు త్వరలో ప్రారంభం

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

కడప-ముద్దనూరు (ఎర్రగుంట్ల మీదుగా) నేషనల్ హైవే పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తహశీల్దార్ శోభన్‌బాబు తెలిపారు. నేషనల్ హైవే రోడ్డుకు సంబంధించి అసిస్టెంట్ ఇంజినీర్ విశ్వనాథ్ గురువారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌తో చర్చించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ముద్దనూరు నుంచి కడప వరకు సుమారు 380 ఎకరాల భూమి హైవే రోడ్డుకు సేకరించనున్నట్లు తెలిపారు. ఎర్రగుంట్ల మండల వ్యాప్తంగా చిలంకూరు మీదుగా తిప్పలూరు వరకు 195 ఎకరాలు హైవేకు భూమి సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రోడ్డు అధికారులు, స్థానిక మండల సర్వేయర్లు కలిసి పెగ్ మార్కింగ్ (నిర్మాణ రేఖలు) ఇచ్చారన్నారు. మార్కింగ్ ఇచ్చిన భూమిలో ఎలాంటి నిర్మాణాలు రైతులు చేయరాదని తెలిపారు. మార్కింగ్ లోపల కొత్తగా నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారికి ఎలాంటి

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న నేషనల్ హైవే ఎఇ విశ్వనాథ్

నష్టపరిహారం రాదని ఆయన పేర్కొన్నారు. హైవే రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన జరిగేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

# హామీలు నెరవేర్చకపోతే కోర్టులో కేసులు

బాండ్లను చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)**

కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే బాధితులతో కలిసి కోర్టుల్లో కేసులు వేయిస్తామని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోనిదొరసానిపల్లిలో తన నివాసంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇవి చంద్రబాబు సుపరిపాలనకు తొలి అడుగులు కావని, ఇవి ఆయన రాజకీయ జీవితానికి చివరి అడుగులు అంటూ వ్యాఖ్యానించారు. ప్రజల ఓటుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, వారికిచ్చిన హామీలను నెరవేర్చకుండా, అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయల్లో దోపిడీ చేస్తోందని ఆరోపించారు. తొలి అడుగు పేరుతో ఇంటికొచ్చే నాయకులను ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. ప్రశ్నించకపోతే బానిసలుగా మిగిలిపోతారని తెలిపారు. ఎన్నికల సమయంలో బాండ్ల రూపంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం తీవ్రమైన మోసం అంటూ ఆరోపించిన రాచమల్లు, బాధితులతో కలిసి కోర్టుల్లో కేసులు వేయనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు ఇంకా అమలు కాలేదని గుర్తు చేశారు. ఏడాది గడిచినా ప్రభుత్వం స్పందించకపోతే తానే స్వయంగా విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన

**ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)**

మైదుకూరు శ్రీబాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో గురువారం అర్బన్ ఎస్ఐ సుబ్బారావు విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు శక్తి యాప్‌ను ఆపద సమయంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా ప్రమాదమని అనిపిస్తే రక్షణ కోసం యాప్ అప్లికేషన్‌పై క్లిక్ చేస్తే చాలు నిమిషాల్లో పోలీస్ రక్షణ అందుబాటులో ఉంటుందన్నారు. పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్-112, రహదారి భద్రత, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ జె.నాగయ్య, హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ గురివిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 8న గండి క్షేత్రంలో వేలం పాటలు

**ప్రజాశక్తి - చక్రాయపేట**

పుణ్య క్షేత్రమైన గండి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 8న మంగళవారం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. గండి క్షేత్రం ఆవరణలో పూలు విక్రయం, అవతారంలో టోల్‌గేట్ వసూలు, దేవస్థానం ఆవరణలో ఉన్న షాపుల వాణిజ్య గదులు బాడుగ పాడుటకు వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిపాజిట్ చెల్లించిన హిందువులు మాత్రమే వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. వేలం దక్కించుకున్న వారు ఆలయ నిబంధనలకు లోబడి తమ కార్యకలాపాలను కొనసాగించాల్సి ఉంటుందన్నారు.

## బడ్జెట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

బడ్జెట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ సంఘ రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 13,450 ప్రయివేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిలో సుమారు 11,000 పైచిలుకు బడ్జెట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. చట్టాలకు దూరంగా ఉన్న పాఠశాలలే ఈ బడ్జెట్ పాఠశాలలుగా ఆయన తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ ఒకటి ప్రకారం నిర్మాణ మైన ప్రయివేట్ పాఠశాలల్లో సరైన జీతాలు ఉండవని తెలిపారు. పిఎఫ్, ఇఎస్ ఐ, గ్రాట్యుటీ ఉండదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించరని పేర్కొ న్నా రు. వాణిజ్యపరమైన విధానాలు ఉంటాయని ఆయన ఆరోపించారు. అధికారు లు బడ్జెట్ పాఠశాలలను సందర్శించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డైరీలతో విద్యార్థులు

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

మండలంలోని అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలకు ఫర్నీచర్, విద్యార్థులకు డైరీలను వితరణ చేశారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారికి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమను ఉన్నతస్థానాలకి చేర్చిన పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు వితరణ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉన్నతి పథకం ద్వారా రుణాలు

**ప్రజాశక్తి - వేముల**

ఉన్నతి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తామని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. స్థానిక శ్రీశక్తి భవన్‌లో గురువారం ఉన్నతి లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలకు ఉన్నతి పథకం డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఉన్నతి పథకం ద్వారా లబ్ధి పొందడానికి ఎస్‌సి, ఎస్‌టిలు, ఒంటరి మహిళలు, విభిన్నప్రతిభావంతులు, దీర్ఘకాలిక రోగాలతో ఉన్న కుటుంబ సభ్యులు, భూమి, ఆస్తులు లేని నిస్సహాయత గల కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్షులు శాంతి, గ్రామ సమైక్య అసిస్టెంట్ కుమారి, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ జ్యోతి, మండల సమాఖ్య అకౌంటెంట్ చిన్నారెడ్డి, డ్వాక్రా మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## మొబైల్స్ షాప్స్ యజమానుల సంఘం ఏర్పాటు

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

స్థానికంగా ఉన్న మొబైల్స్ షాప్స్ యజమానులందరూ ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నాలుగు రోడ్ల కూడలిలో బాద్‌షా సెల్ పాయింట్ వద్ద 20 మంది యజమానులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఎర్రగుంట్ల మొబైల్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ గౌస్ (బాద్‌షా మొబైల్స్ షాప్ యజమాని) మాట్లాడుతూ ఇటీవల నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ముద్దనూరు రోడ్డులో ఒక సెల్ పాయింట్ కాలిపోయిందన్నారు. సంబంధిత యజమాని రూ.లక్షల సరుకు కాలిపోయి రోడ్డున పడ్డాడని తెలిపారు. సంఘం ఏర్పడి ఉంటే సంఘం తరపున ఎంతోకొంత సాయం చేసుకునే వారమన్నారు. నెలకోమారు అందరూ కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేయదలుచుకున్నామన్నారు. షాపుల వద్ద కొందరు బెదిరింపులకు కూడా పాల్పడుతుంటారని తెలిపారు. కడప రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అసోసియేషన్‌ను రిజిస్ట్రేషన్ చేశామన్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా జాఫర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ వడ్డేమాని వెంకట మోహన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేష్‌బాబు, ట్రెజరర్ గౌస్‌పీర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అలీ అహ్మద్, మునీర్ అహ్మద్ బాధ్యతలు చేపట్టారని తెలిపారు.

సంఘంగా ఏర్పాటైన మొబైల్స్ షాప్స్ యజమానులు

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

## విద్యుత్ స్తంభాలు ఇలా.. ప్రమాదం జరిగితే ఎలా..?

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండల పరిధిలోని వివిధ గ్రామాల పంట పొలాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ప్రమాదాలు పొంచి ఉన్నాయని రైతులు భయాందోళన చెందుతున్నారు. వివరాల్లోకెళితే.. పిచ్చాపాటి పల్లె నుంచి పత్తూరు వెళ్లే పొలాల దారిలో విద్యుత్ స్తంభాలు చాలా వరకు నేలకొరిగాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వరి పైరు సాగు చేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఒరిగిన స్తంభాలతో తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడుతూ ఉన్నాయని హడలిపోతున్నారు. స్తంభాలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రతిభ సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

## ఎస్ఆర్ఐటి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

అనంతపురం జేఎన్టీయూ ఏప్రిల్, మే 2025లో మూడవ సంవత్సరం బిటెక్ సెకండ్ సెమిస్టర్ నిర్వహించిన పరీక్షా ఫలితాలలో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించారని ప్రిన్సిపల్ పాండురంగన్ రవి తెలిపారు. సివిల్ బ్రాంచ్ విభాగంలో పి.శుభా అఖిల్ 86.24, కె కావ్య 84.62, ఎంఎస్ మహమ్మద్ అనీఫ్ 83.12, ఇఇ విభాగంలో ఎన్.దేవిశ్రీ 89.68, యు జ్యోతి స్వరూప 86.45, సి భాగ్యలక్ష్మి 86.24, ఇసిఇ విభాగంలో ఎన్ శాలిని, జె దివ్య 86.67, ఎ తేజున్నిస 86.02, జి లక్ష్మి 85.59, సిఎస్ఇలో కె వెంకటసాయి జయంత్ 89.18, కె మహమ్మద్ జాఫర్ 88.63, సి త్రిపురాంబిక 88.36 శాతం మార్కులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఒడిలు, అధ్యాపకులు అభినందించారు.

## ఆన్‌లైన్‌లో 'అన్నదాత సుఖీభవ' అర్హుల వివరాలు

**ప్రజాశక్తి - చాపాడు**

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి సంబంధించి అర్హుల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం వెబ్‌సైట్‌ను అందుబాటులో ఉంచిందని వ్యవసాయ అధికారి దేవి పద్మలత తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20వేలు ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. రైతు స్థితిని తనిఖీ చేయడానికి అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో స్టేటస్ చెక్ చేసుకునే సౌకర్యం ఉందని తెలిపారు. ఒక రైతు అనర్హుడిగా గుర్తించబడి, ఇది తప్పు అని విశ్వసిస్తే, వారు పోర్టల్‌లో అందుబాటులో ఉన్న గ్రీవెన్స్ మాడ్యూల్‌ని ఉపయోగించి ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాలు, సందేహాల కోసం రైతులు టోల్ ఫ్రీ నంబర్ 155251ని సంప్రదించవచ్చని తెలిపారు.

## పంటల బీమాను విడుదల చేయాలి

**- వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి**

**ప్రజాశక్తి - వేంపల్లె**

గతేడాదికి సంబంధించిన ఖరీఫ్, రబీ పంటల బీమాను కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్‌రెడ్డి కోరారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతేడాది రైతులు ఖరీఫ్‌లో వేరుశనగ, పత్తి, కంది, మినుము సాగు చేశారన్నారు. సకాలంలో వర్షాలు రాకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండి పోయినట్లు చెప్పారు. రైతులకు చాలా నష్టం వాటిల్లిందని చెప్పారు. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి ఖర్చు వచ్చినట్లు చెప్పారు. రబీ సీజన్‌లో కూడా ఆశించినంత పంట దిగుబడి రాక రైతులు చాలా నష్టపోయారని చెప్పారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతు లకు రావాల్సిన ఖరీఫ్, రబీ పంటల బీమా, రైతు భరోసా విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

### పేరు మార్పు

గజ్జల హర్షవర్ధన్ రెడ్డి (ఆధార్ నెం. xxxx xxxx 9629), S/o G.నడిపి అంకాల్ రెడ్డి D.No.5-4-194 పెద్దరంగాపురం (వి&పో), పులివెందుల మండలం, వైయస్సార్ కడప జిల్లా. AP-516390 నా SSC సర్టిఫికేట్ మరియు ఇతర నా సర్టిఫికేట్‌లలో నా తల్లి పేరు గజ్జల కేశమ్మ అని పేర్కొనబడిందని, అయితే వాస్తవానికి అమే పేరు గజ్జల వెంకటకేశమ్మ అని (XXX XXXX 4897) ఆధార్,ఓటర్ ఐడి,భూమి పత్రాలు మొదలైన వాటిలో ఉన్నాయి.గజ్జల కేశమ్మ మరియు గజ్జల వెంకటకేశమ్మ అని రెండు పేర్లు ఒకరివే అని నేను ఇందుమూలంగా తెలియజేస్తున్నాను.

### పేరు మార్పు

గజ్జల హర్షవర్ధన్ రెడ్డి (ఆధార్ నెం. xxxx xxxx 9629), S/o G.నడిపి అంకాల్ రెడ్డి D.No.5-4-194 పెద్దరంగాపురం (వి&పో), పులివెందుల మండలం, వైయస్సార్ కడప జిల్లా. AP-516390 నా SSC సర్టిఫికేట్ మరియు ఇతర నా సర్టిఫికేట్ లలో నా తండ్రి పేరు గజ్జల అంకాల్‌రెడ్డి అని పేర్కొనబడిందని, అయితే వాస్తవానికి అతని పేరు గజ్జల నడిపి అంకాల్ రెడ్డి అని (XXX XXXX 4264) ఆధార్, ఓటర్ ఐడి,భూమి పత్రాలు మొదలైన వాటిలో ఉన్నాయి.గజ్జల అంకాల్‌రెడ్డి మరియు గజ్జల నడిపి అంకాల్ రెడ్డి అను రెండు పేర్లు ఒకరివే అని నేను ఇందుమూలంగా తెలియజేస్తున్నాను.

### IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: PRODDATUR

**O.S.No. 47/ 2021**

1. కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, Represented by its Branch Manager కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు బ్రాంచ్, వైయస్సార్ కడప డిస్టిక్, ఆంధ్రప్రదేశ్. ...వాది

**Vs**

రాజుపాలెం సరోజ W/o రాజుపాలెం పుష్పరాజు, హిందూ క్యాటరింగ్ బిజినెస్, డోర్‌నెంబర్ 17/173 పొట్టిపాడు రోడ్డు, గోపవరం ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం కడప జిల్లా. ...ప్రతివాది

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాది అయిన నీపై నీవు వాది వద్ద తీసుకున్న లోన్ డబ్బులు వసూలు చేసుటకు దావా దాఖలు చేసినారు. అట్టి దావా యందు నీవు రాజశ్రీ కోర్టు వారి సమ్మర్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా 15.07.2025 తేదీన పై కోర్టు యందు వాయిదా ఉన్నది. కావున పై కోర్టు యందు ఉదయం 10:30 గంటలకు ప్రతివాది అయిన నీవు హాజరై పైన తెలిపిన కోర్టు యందు ఏమైనా ఆక్షేపణలు ఉన్నాయెడల నీవు గాని మీ వకీలు ద్వారా కానీ తెలుపున వచ్చును లేనంతట నీకు పరోక్షంగా తీర్మానించబడును.

**వాయిదా 15.07.2025**

**//By Order of the Court//**

**సి. షకీల్ అహ్మద్**
పెనెల్ అడ్వకేట్,
కెనరా బ్యాంకు ప్రొద్దుటూరు.

### IN THE COURT OF THE HON'BLE IIIRD ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA

**O.S.No. 698 /2022**

Rayalaseema Grameena Bank, Now called as AP Grameena Bank, Represented by its Branch manager, Pendlimarry Branch, Kadapa District. **...Plaintiff**

**Vs**

1. Pothula Eswara Reddy S/o. Eswara Reddy, Hindu, aged about 65 years, having died his LRS Defendants No: 2 to 4
2.Pothula Lakshmi Devi W/o. P. Eswara Reddy, Hindu, aged about 55 years, Housewife.
3.Pothula Upendra Reddy S/o. P. Eswara Reddy, Hindu, aged about 35 years, Private employee.
4. Pothula Sridhar Reddy S/o. P. Eswara Reddy, Hindu, aged about 30 years, private employee.
The defendants No: 2 to 4 are residing at DNo: 3-16, Konduru village, Pendlimarry Mandal, Kadapa District.
5. Yerraguntla Siva Prasad Rao S/o. Subba Rao, Hindu, aged about 65 years, cultivation, residing at Konduru village, Pendlimarry Mandal, Kadapa District, having died his legal heirs defendants No: 6 to 7
6. Yerraguntla Savithramma w/o Yerraguntla Venkata Siva Prasad Rao, Hindu, aged about 56 years, House wife,
7.Yerraguntla Venkata Subba Rao S/o Yerraguntla Venkata Siva Prasad, Hindu, aged about 25 years, business,
Defendants No: 6&7 are residing at D No:1/7783-B, Maruthi Nagar Sachivalayam behind Srikrishna Temple, Kadapa city, YSR Kadapa District.
(Defendants No: 6 & 7 were added as per the orders passed in IA NO: 965/2024 dated:25-07-2024).

**...Defendants**

**NOTICE**

Please take this notice that the above suit filed by the plaintiff bank for recovery of the suit amount against you stands posted on 08-07-2025 for appearance of No: 3,6 and 7 before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocates failing which the matter will be decided in your absence.

**A. RAJA REDDY**
**Advocate for the Plaintiff**

### మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

**I.P.No. 53/2016**

మురికి మల్లిఖార్జున రావ్, W/o వెంకటేశ్వర్లు, హిందూ, 60 సం॥, ఫ్లాట్ నెం.401, శ్రీనిలయ అపార్ట్‌మెంట్, వైఎమ్ఆర్ కాలని, ప్రొద్దుటూరు. **...పిటిషనర్**

**Vs**

4. ప్రొద్దుటూరు దస్తగిరమ్మ, S/o పెద్ద నరసింహులు, 68 సం॥
5. ప్రొద్దుటూరు చంద్రయ్య, S/o పెద్ద నరసింహులు 55 సం॥
6. ప్రొద్దుటూరు జయసింహ, S/o పెద్ద నరసింహులు, 52 సం॥
7. ప్రొద్దుటూరు దస్తగిరి, S/o పెద్ద నరసింహులు, 50 సం॥లు
సాకిన్ అందరు పాండురంగ స్వామి గుడి వీధి, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు.

**...R4 to R7 రెస్పాండెంట్లు**

**నోటీసు**

పై నెంబరు పిటిషన్‌ను పిటిషనర్ R4 to R7 రెస్పాండెంట్లు అయిన మీ పైన పిటిషన్ షెడ్యూలు దాఖల ఆస్థిని మీ తండ్రి/ భర్త అయిన పి.నరసింహులు గారు దేవతి జనార్ధన్ రావు గారికి వ్రాయించి ఇచ్చిన 10.02.2016వ తేదీ గల విక్రయ దస్తావేజును annulling చేయకోరుచు మరియు ఇతర పరిహారంలు రా కోరి దాఖలు చేసి వున్నారు. అట్టి పిటిషన్‌పై మీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 1.08.2025వ తేదీన స్వయంగా కానీ లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

**వాయిదా : 01/8/2025**

**//By Order of the Court//**

**వి.హరిప్రసాద్**
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

### మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు కడప ప్రొద్దుటూరులో

**O.S.No. 16/2009**

1. ఎస్.లక్ష్మిదేవి, W/o ఎస్.లక్ష్మయ్య, హిందూ, 43 సం॥లు, డోర్ నెం.13/538, శివాలయం వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా & వగైరాలు.

**...వాదులు**

**Vs**

15. ఎస్.రామక్క, W/o లేటు శ్రీరాములు, హిందూ, 77 సం॥లు, ఫ్లాట్ నెం.204, మారుతి అపార్ట్‌మెంటు, మండిబజారు వీధి, ప్రొద్దుటూరు టౌన్,
16. ఎస్.ఈశ్వరమ్మ, W/o లేటు వెంకటేశ్వర్లు, హిందూ, 58 సం॥లు, డోర్ నెం.13/541, శివాలయం వీధి, ప్రొద్దుటూరు టౌన్.
17. ఎస్. ఆదినారాయణ, S/o లేటు శ్రీరాములు, హిందూ, 46 సం॥లు, ఫ్లాటు నెంబరు 204, మారుతి అపార్ట్‌మెంటు, మండి బజార్ వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.

**...ప్రతివాదులు**

**దావా సమను**

పై నెంబరు దావాను భాగపరిష్కారం కోరి దాఖలు చేసివుంటున్నారు. అట్టి దావాలో 15to 17వ ప్రతివాదులు అయిన మీరు పై కోర్టులో హాజరగుటకు గాను 11.7.2025వ తేదీన వాయిదా ఉంటున్నది. సదరు వాయిదా నాడు ఉదయం 10.30 గం॥ ఖుద్దన గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

**వాయిదా తేది: 11/7/2025**

**//By Order of the Court//**

**జి.శ్రీనివాసులు**
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

### IN THE COURT OF THE HON'BLE IIND ADDL JUNIOR CIVIL JUDGE, KADAPA

**O.S.No. 697 /2022**

Rayalaseema Grameena Bank, Now called as AP Grameena Bank, Represented by its Branch manager, Pendlimarry Branch, Kadapa District. **...Plaintiff**

**Vs**

1.Bareddy Chandra Obul Reddy S/o. B. Obul Reddy, Hindu, aged about 64 years, agriculturist, having died his LRS Defendants NO: 2 to 4
2.Bareddy Rama Lakshumma W/o Bareddy Chandra Obul Reddy, Hindu, aged about 55 years, Housewife.
3.Bareddy Obul Reddy S/o Bareddy Chandra Obul Reddy, Hindu, aged about 35 years, private employee.
4.G. Lakshmi Devi D/o Bareddy Chandra Obul Reddy, Hindu, aged about 32 years, Housewife.
5.Araveti Obul Reddy S/o A. Obaiah, Hindu, aged about 60 years, agriculturist.
All are residing at Bareddypalle village, Pendlimarry Mandal, Kadapa District.

**...Defendants No: 1 to 5**

**NOTICE**

Please take this notice that the above suit filed by the plaintiff bank for recovery of the suit amount against No: 2 to 5 of you the case stands posted on 12/08/2025 for appearance of No: 2 to 5 of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocate failing which the matter will be decided in your absence.

**A. RAJA REDDY**
**Advocate for the Plaintiff**

### IN THE COURT OF IInd ADDITIONAL DISTRICT JUDGE : PRODDATUR

**I.A.No. 1078/25**
**A.S.No. 35/17**

1. Sulthan Sab Gari Hussian Sab having died his L.Rs.
2. Sulthan Sub Gari Hussian Bee, W/o Late Hussian Sab, Muslim, aged 50 years, R/o D.No.2/174, Pedda Settypalli (Vi), Proddatur (M), YSR Kadapa District & Others.

**...Petitioners/Appellants**

**Vs**

5. Kadiyam Padmavathi, W/o Pedda Subbarayudu, Hindu aged 62 years, R/o D.No.2/173,
7. Kadiyam Sunitha, W/o Narayana, Hindu, aged 30 years, R/o. 2/173,
8. Kadiyam Suma Latha, D/o Pedda Subba Rayudu, Hindu, aged 22 years, R/o D.No.2/173,
5,7 & 8 All R/o Peddasettypalli (Vi), Proddatur (M), YSR Kadapa District.

**...Respondents No.5,7 & 8/ Proposeal Respondents 5,7,8**

**NOTICE**

పై నెంబరు పిటిషన్‌ను R1 అయిన కడియం పెద్ద సుబ్బరాయుడు గతించినందున ఆయన వారసులుగా R5 కె.పద్మావతి, R7 కె.సునీత, R8 కె.సుమలతలను చేర్చకోరుతూ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ పైన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 30.07.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు ద్వారా కానీ హాజరై తెలుపుకోవలెను. లేనిచో నీ పరోక్షంన ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

**వాయిదా తేది: 30.07.2025**

**//By Order of the Court//**

**ఎన్.వి.వరప్రసాద్**
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

### IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: PRODDATUR

**O.S.No. 8/2021**

1. కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, Represented by its Branch Manager కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు బ్రాంచ్, వైయస్సార్ కడప డిస్టిక్, ఆంధ్రప్రదేశ్. ...వాది

**Vs**

1.ఎర్రమాసు హేమలత W/o వై శ్రీనివాసులు వయస్సు 39 సంవత్సరాలు, బిజినెస్ డోర్ నెంబర్ 5/82 రామాపురం, పెద్ద శెట్టి పల్లె గ్రామం, ప్రొద్దుటూరు మండలం కడప జిల్లా.
2. పెట్లు శ్రీనివాసులు, S/o చిన్న సుబ్బరాయుడు హిందూ వయస్సు 41 సంవత్సరాలు డోర్ నెంబర్ 15/513 -11 బాలాజీ నగర్ ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం కడప జిల్లా. ...ప్రతివాది

పై నెంబర్ దావాలో వాది,ప్రతివాది అయిన మీపై మీరు వాది వద్ద తీసుకున్న లోన్ డబ్బులు వసూలు చేసుటకు దావా దాఖలు చేసినారు. అట్టి దావా యందు మీరు రాజశ్రీ కోర్టు వారి సమ్మర్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా 15.07.2025 తేదీన పై కోర్టు యందు వాయిదా ఉన్నది. కావున పై కోర్టు యందు ఉదయం 10:30 గంటలకు ప్రతివాది అయిన మీరు హాజరై పైన తెలిపిన కోర్టు యందు ఏమైనా ఆక్షేపణలు ఉన్నాయెడల మీరు గాని మీ వకీలు ద్వారా కానీ తెలుపునవచ్చును లేనంతట మీకు పరోక్షంగా తీర్మానించబడును.

**వాయిదా 15.07.2025**

**//By Order of the Court//**

**సి. షకీల్ అహ్మద్**
పెనెల్ అడ్వకేట్,
కెనరా బ్యాంకు ప్రొద్దుటూరు.